క్లుప్తంగా

అంతర్గత మూల్యాంకన మార్కుల పరిశీలన



అంతర్గత మూల్యాంకన పత్రాలను పరిశీలిస్తున్న మానిటరింగ్ టీం

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మూల్యాంకన మార్కులను మానిటరింగ్ టీం సభ్యులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శివయ్య వారికి పాఠశాల మార్కుల రిజిస్టర్లను, రికార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ టీం లీడర్ వెంకటయ్య, టీం సభ్యులు రమేష్, రవిబాబు, యాకయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, హర్రున్, ఉపేందర్‌రెడ్డి, సాల్మన్, ప్రదీప్‌కుమార్, ఉపేందర్, మధూకర్, అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు పంట సాగుపై శిక్షణ

తిరుమలగిరి : తొండ గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు భూమి జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని కోరారు.

తపాలా సేవలపై అవగాహన

తుంగతుర్తి : పోస్టల్ ఖాతాదారులు ఆన్‌లైన్ ద్వారా ఇంటి నుంచే ఖాతాలను నిర్వహించుకోవచ్చని పోస్టల్ సబ్ ఇన్‌స్పెక్టర్ గొనీ సురేష్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో వినియోగదారులకు ఆన్‌లైన్‌లో పోస్టల్ ఖాతాల నిర్వహణపై అవగాహన కల్పించారు. తపాలాశాఖలో ఖాతాలు ఓపెన్ చేసుకుంటే ఎలాంటి అదనపు చార్జీలు ఉండవన్నారు. తపాలాశాఖ వినియోగదారులకు నిరంతరం సేవలు అందిస్తుందని తెలిపారు. ఆయనతోపాటు పోస్టల్ సిబ్బంది ఆంజనేయులు, ప్రదీప్ ఉన్నారు.

దైవభక్తి అలవర్చుకోవాలి



రామన్నగూడెంలో పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జెడ్పీటీసీ

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకొని మానసిక ప్రశాంతత పొందాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. రామన్నగూడెం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనిరెడ్డి శేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పొట్టిపాక సైదులు, కర్నాటి మురళి, రేఖల సైదులు, కంచర్ల పాండు, ముదిరాజ్ సంఘం నాయకులు తవిటి వెంకన్న, మర్రి నర్సయ్య, పోల్దాసు జానయ్య, పూల సైదులు, అంకిరెడ్డి వెంకులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు



ఫణిగిరి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

నాగారం : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న చర్చిలలో బుధవారం రాత్రి క్రైస్తవులు భస్మ బుధవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫణిగిరి సీఎస్ఐ చర్చిలో సంఘకాపరి రెవరెండ్ జి.రత్నాకర్ మాట్లాడారు. క్రైస్తవ మతంలో ఈస్టర్‌కు ముందు 40 రోజులు ఏసుక్రీస్తు అనుభవించిన శ్రమలకు గుర్తుగా ప్రత్యేక ప్రార్థనలతో భస్మ బధవారం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజర్, ప్రకాశ్, అఖిల్, నరేష్, ముదిగొండ కళమ్మ, వసంత, స్వరూప, కల్పన, పరిమళ, యాదమ్మ, గీత, కరుణ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడికి నివాళి



నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ అనితఅంజయ్య

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుట్ట శ్రీనివాస్‌గౌడ్(48) మృతి పార్టీకి తీరని లోటని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. గురువారం శ్రీనివాస్‌గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మామిడి రేవతిపరందాములు, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, పాదిల నాగార్జున, చిట్టిపు నారాయణరెడ్డి, దంతాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరైనా నిష్ప్రయోజనం

- పూర్తిగా దెబ్బతిన్న కొత్తగూడెం, బొల్లంపల్లి గ్రామాల రోడ్లు
- నిధులు సకాలంలో అందడంలేదని పనులకు ముందుకురాని కాంట్రాక్టర్లు
- అధ్వాన రహదారులతో రాకపోకలకు ప్రజల అవస్థలు



గుంతలమయంగా ఉన్న కొత్తగూడెం రోడ్డు



అధ్వానంగా మారిన బొల్లంపల్లి రోడ్డు

అర్వపల్లి : గ్రామీణ ప్రాంతాల మట్టిరోడ్లను బీటీగా చేయడం, గతంలో తారు వేసిన రోడ్లు దెబ్బతినడంతో బీటీ రెన్యూవల్ చేయడం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ ఈ పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్‌లు ముందుకు రాకపోవడంతో ఏళ్లుగా నిధులు అలాగే ఉండిపోతున్నాయి. దీంతో గ్రామీణులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇందుకు నిదర్శనమే జాజిరెడ్డిగూడెం మండలంలోని బొల్లంపల్లి, కొత్తగూడెం రోడ్లు.

నిధులు మంజూరై ఏడాదిన్నర దాటినా..

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఈ రోడ్డు అర్వపల్లి నుంచి చాకలిగూడెం మీదుగా కొత్తగూడెం వరకు పూర్తిగా బీటీ లేచిపోయి కంకరతేలి అధ్వానంగా మారింది. కనీసం పాదచారులు సైతం నడిచివెళ్లలేని విధంగా తయారైంది. ఈ గ్రామ రోడ్డు 5కి.మీ గాను బీటీ రెన్యూవల్ కోసం ఎంఆర్ఆర్ కింద రూ.71లక్షలు మంజూరై ఏడాదిన్నర దాటింది. అయితే ఇప్పటికే ఈ రోడ్డు పని చేపట్టుటకు 3సార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. చివరగా ఇటీవల 4వసారి కూడా టెండర్‌ను పిలిచారు. ఇదిలా ఉంటే 365 హైవే నుంచి బొల్లంపల్లి-పర్సాయపల్లి ఫార్మేషన్ రోడ్డును బీటీగా మార్చుటకు రూ.3.80కోట్లు మంజూరయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి కూడా టెండర్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. అయితే బిల్లులు సకాలంలో రావడం లేదనే కారణంతో కాంట్రాక్టర్‌లు ఈ రోడ్ల పనులు చేపట్టడానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు దెబ్బతిని ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామ బీటీ రోడ్డు రెన్యూవల్‌కు ఏడాదిన్నర కిందటే నిధులు మంజూరయ్యాయి. కానీ ఇంత వరకు పనులు చేపట్టకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిని నడిచి కూడా వెళ్లలేని విధంగా తయారైంది.

– రామసాని రవీందర్, కొత్తగూడెం

బీటీ పనులు వెంటనే చేపట్టాలి



365 హైవే నుంచి బొల్లంపల్లి మీదుగా పర్సాయపల్లి వరకు రోడ్డును బీటీగా మార్చుటకు నిధులు మంజూరయ్యాయి. అయినా పనులు మొదలు కావడం లేదు. బీటీకి నిధులు మంజూరు కావడంతో ఎంతో సంతోష పడ్డాం. కానీ ఇంత వరకు పనులు చేపట్టకపోవడం చాలా విచారకరం.

– కేసాని రాహుల్, బొల్లంపల్లి

ప్రతి ఇంటికీ భగీరథ నీటిని అందించాలి

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించడానికి సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం చేపట్టారని, మిషన్ భగీరథ తాగునీరు ప్రతి ఇంటికీ అందేలా అధికారులు పనిచేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ తాగునీటి సమస్యలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ తాగునీరు అందాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ కొరతగాని, లీకేజీలు గాని ఉంటే వెంటనే గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందించి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, మిషన్ భగీరథ అధికారులు వెంకటేశ్వర్లు, పాపారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

150 టన్నుల యూరియా రాక



మండలానికి వచ్చిన యూరియా

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండలానికి 150 టన్నుల యూరియా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుత యాసంగి సీజన్‌లో యూరియా వాడకం అధికంగా ఉంది. అయితే డిమాండ్‌కు తగినట్లుగా పీఏసీఎస్ సెంటర్లు, ఇతర ప్రైవేటు మార్కెట్‌లోనూ యూరియా అందుబాటులో లేకుండాపోయింది. వచ్చిన యూరియా వచ్చినట్లుగా అయిపోతుండటంతో చాలామంది రైతులు క్యూలైన్లలో నిల్చుంటున్న పరిస్థితి నెలకొంది. ఈ విషయమై గురువారం సాక్షి కథనాన్ని ప్రచురించింది. దీంతో స్పందించిన మండల అధికారులు ఆత్మకూరులో 70 టన్నులు, నెమ్మికల్‌లో 40 టన్నులు, ఏపూరులో 40 టన్నుల యూరియాను తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచారు. ఈ యూరియాను ఆయా పీఏసీఎస్ కేంద్రాల్లో శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి దివ్య తెలిపారు.

ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు



వట్టిఖమ్మంపహాడ్‌లో ఆటోమెటిక్ స్టార్టర్ తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం విద్యుత్ సిబ్బంది వ్యవసాయ మోటార్ల ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించారు. రైతులకు కనీస సమాచారం ఇవ్వకుండానే విద్యుత్ సిబ్బంది స్టార్టర్లను తొలగిస్తుండటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గురువారం దాదాపు 100 మంది రైతులకు చెందిన మోటార్ల స్టార్టర్లను విద్యుత్ సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో పోర్‌మెన్ ధరావతు వెంకన్న, సిబ్బంది గురువయ్య, రమేష్, సతీష్, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్కలకు నీరు పోస్తున్న ఎంపీఓ

చివ్వెంల : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల పంచాయతీరాజ్ అధికారి టి.గోపి అన్నారు. గురువారం చివ్వెంల మండల కేంద్రంలో హరితహార మొక్కలకు నీరు పోసి మాట్లాడారు. మొక్కల పరిరక్షణ కోసం కృషి చేయాలని, గ్రామంలో నాటిన మొక్కల సంరక్షణ పట్ల సంబంధిత గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అదే విధంగా వన నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రజినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న బీజేపీ నాయకులు

నూతనకల్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. గురువారం తాళ్లసింగారం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస - బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో దేశం ప్రపంచంలో అన్ని రంగాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. రాష్ట్రంలో నియంతృత్వ కేసీఆర్ పాలనను అంతమొందించాలని, ప్రజలు రానున్న ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ కనకం వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, కొమ్ము పరమేష్, చెవగాని శ్రీనివాస్, సున్నం జలేందర్, జటంగి సైదులు, మట్టపల్లి సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంపాదనతో అధికారంపై గురి



ఏపూరు తండాలో గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న రమేష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : అన్ని వర్గాల ప్రజలు కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణలో అక్రమంగా సంపాదించిన డబ్బుతో గెలవాలని చూస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మహాపాదయాత్రలో భాగంగా గురువారం 15వ రోజు మండల పరిధిలోని బొప్పారం, ఏపూరు, ఏపూర్ తండా, బోడ తండా, అచ్యుతండాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేటలో అక్రమ సంపాదన, భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు, ఇసుక మాఫీయాలు పెరిగిపోయాయని అన్నారు. జగదీశ్‌రెడ్డి మంత్రిగా అధికారంలోకి వచ్చాక రాజకీయంగా ప్రజాబలం ఉన్న నాయకులను తొక్కుకుంటూ వచ్చాడని విమర్శించారు. గ్రామాల్లో ప్రశ్నించే గొంతుక లేకుండా అణచివేసి ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2500ల మద్దతు ధర, ఏడాదికి కుటుంబానికి రూ.15 వేలు, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు, అంతేకాకుండా రూ.500కే గ్యాస్ ఇస్తామన్నారు. రైతులకు భూ సమస్యలు తెచ్చే ధరణిని రద్దు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బోడ తండాలో గిరిజన మహిళలతో బంజారా నృత్యం చేశారు. ఈ కార్యక్రమం గోపాల్ రెడ్డి, పానుగంటి మల్లారెడ్డి, భోజ్యా నాయక్, పత్యా నాయక్, వెంకన్న నాయక్, హేమ నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సాయి మందిర వార్షికోత్సవం ప్రారంభం



మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీ యోగా షిర్డీ సాయి మందిర తృతీయ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మందిరంలో ఉదయం పంచామృత అభిషేకం, అలంకరణ, విశేషార్చన, ప్రసాద వితరణ, మధ్యాహ్న హారతి, అన్నదానం, సంధ్యా హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మందిరంలో బాబాను దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కడియం రామచంద్రయ్య, గుంటూరు జిల్లా మైన్స్ ఏజీ టి.కిశోర్ బాబు, కె.శ్రీనివాస్-రమణ, మారపాక రాములు, పాక వీరేష్‌యాదవ్, అంకిరెడ్డి శ్రీను, మీలా వెంకటేశ్వర్లు, ఎంపీఓ పి.ఉపేందర్‌రావు, సంతోష్‌రెడ్డి, టీపీ దీపిక, కుంభం నాగరాజు, ఎం.శేఖర్, ఎస్.నిరంజన్, అర్చకులు ఖండవిల్లి సాయిరాం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల నమోదు పరిశీలన



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న కృపాకర్

సూర్యాపేట : ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్‌లైన్ దరఖాస్తులకు మంచి స్పందన లభిస్తోందని జిల్లా బీఆర్ఎస్ నాయకుడు గండూరి కృపాకర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో ఏర్పాటుచేసిన ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్‌లైన్ దరఖాస్తు శిబిరం గురువారం మూడవరోజుకు చేరింది. ఈ శిబిరాన్ని గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవకు సుమారుగా 1200 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. త్వరలో కార్మికుల కోసం ఈశ్రమ్ కార్డు ఆన్‌లైన్ ప్రక్రియ శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్డు ద్వారా కార్మికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల వెంకట్ రెడ్డి, సయ్యద్ సలీం, గుడిపూడి వెంకటేశ్వరరావు, సూదిని చంద్రశేఖర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, తీరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, బెజగం ఫణి, ఉల్లి రామాచారి, కుక్కడపు సాలయ్య, భిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్, ఎండీ ఇస్మాయిల్, ఆరోగ్యమిత్ర రమణ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు జగదీష్, భూతరాజు మధు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక వనరుల వినియోగంపై అవగాహన



మాట్లాడుతున్న కాసా కోర్డినేటర్ ప్రేమ్‌కుమార్

తుంగతుర్తి : ప్రజలు స్థానిక వనరులను సమీకరించుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కాసా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్.ప్రేమ్‌కుమార్ అన్నారు. కాసా జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో స్థానిక వనరుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళా సంఘాలు స్వల్పకాలిక, మధ్య, దీర్ఘకాలిక పొదుపులతో సమైక్య సంఘాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసా సభ్యులు అన్నెపర్తి నర్సయ్య, మంగమ్మ, మధుసూదన్, సైదులు, ధనమ్మ, మనోజ్, సుజాత, రజిత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లాల తొలగింపు



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో నల్లాలను తొలగిస్తున్న సిబ్బంది

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్ను కట్టని వారికి రెడ్ నోటీసులు ఇచ్చిన గడువు పూర్తయిన సందర్భంగా గురువారం మున్సిపల్ సిబ్బంది ఇంటి యజమానుల నల్లాలను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటి యజమానులు తప్పనిసరిగా ఇంటి పన్ను కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఖదీర్, సిబ్బంది సోమల్లు, పరశురాం, ఉమేష్, వెంకన్న పాల్గొన్నారు.

సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవం



కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్ర తృతీయ వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషాపద్మిని ఛాయ సమేత సూర్యనారాయణస్వామి కల్యాణతంతు కార్యక్రమాన్ని వేదపండితుడు మూర్తి శ్రీనివాస శర్మ, అర్చకుడు శ్రీనివాసశర్మలు నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్ రెడ్డి, శ్రీరంగం రాము, గనపురం నరేష్, ఇంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదానం



రక్తదానం చేస్తున్న సిబ్బంది, విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు గురువారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముత్యాల రాజు, డాక్టర్ ఎస్.నాగేశ్వరరావు, పరమేశ్వరి, శ్రీనివాస్, జానకిరాములు, శివశంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఆర్‌ను కలిసిన నాయకులు

మద్దిరాల : ఏఐసీసీ సభ్యుడిగా ఎన్నికైన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుతిబుద్దీన్ గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గన్నయ్య, బొల్లికొండ సురేష్, రావులు వెంకన్న, కోల కృష్ణ, సందీప్, కట్ల సాయి పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న కమిషన్‌దారులు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌దారులకు తీసుకొచ్చిన ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని గురువారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆర్తి అసోసియేషన్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సామ ఆంజనేయులు, గజ్జెల శేఖర్, టి.లక్ష్మణ్, భిక్షపతి, ప్రవీణ్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దు

నాగారం : పదవ తరగతి విద్యార్థులు పరీక్ష సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల వైద్యాధికారి డాక్టర్ నాగేష్ అన్నారు. పరీక్ష సమయంలో మానసిక ఒత్తిడిని ఎలా అధిగమించాలనే అంశంపై గురువారం మండల పరిధిలోని ఫణిగిరి జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు పరీక్ష సమయంలో మానసిక ప్రశాంతత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఏఎన్ఎం పూలమ్మ, ఆశలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

నాగారం : రైతులు గొర్రెలకు, మేకలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు వేయించాలని పశుసంవర్ధక శాఖ తుంగతుర్తి సహాయ సంచాలకుడు డాక్టర్ బి.రవిప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గొర్రెలకు, మేకలకు వ్యాధులు సోకకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో 2,051 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాపించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి, జేవీఓ వై.నాగరాజు, ఎల్ఎస్ఏ మురళీ, సిబ్బంది మధుసూదన్, రైతులు మొదాల రామలింగయ్య, బయ్యం అర్వపల్లి, కొమరయ్య, బెల్లి వీరయ్య, కాసం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాపించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షంలు అన్నారు. గురువారం మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు తాపించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మానాగేందర్, ఎంపీటీసీ అలివేలు, పశువైద్యాధికారులు గోపి, అనిల్, సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురంలో గురువారం నట్టల నివారణ మందును వైద్యాధికారిని రజిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం నట్టల నివారణ మందును ఉచితంగా పంపిణీ చేస్తోందని తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ మహేందర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : జీవాలలో నట్టల నివారణ కోసం ప్రభుత్వం అందించే ఉచిత మందును పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. గురువారం కుంచమర్తిలో గొర్రెలు, మేకలకు సామూహిక నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఏడాదికి రెండుసార్లు ప్రభుత్వం ఉచితంగా మందును పంపిణీ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, డాక్టర్ బి.అర్జున్, వీఎల్ఓ కేఎస్ఎస్ పద్మ, పెంపకందారుల సంఘం చైర్మన్ మన్నె వెంకన్న, సుహాసిని, జాని, భాగ్యమ్మ, పరమేష్, బుచ్చిరాములు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : మాలిపురంలో నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్న వైద్యాధికారిని రజిత

సంక్షిప్తంగా..

నష్టపరిహారం అందజేత

నూతనకల్ : తాళ్లసింగారం గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందిన సంఘటనలో రైతు జిట్ట సంజీవరెడ్డికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.40వేల నష్టపరిహారాన్ని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పన్నాల సైదిరెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, చేపూరి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

భవిత విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలి

సూర్యాపేటటౌన్ : భవిత విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్యయాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోడ కూలిన సంఘటన జరిగి మూడు రోజులైనా ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే స్పందించకపోతే నిరాహార దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు బారి అశోక్, తగుళ్ల జనార్దన్, కోళ్ల కరుణాకర్, వికాస్ రాజ్, అశోక్, రామానాయుడు, మధుసూదన్, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి దాతల ఆర్థిక చేయూత

సూర్యాపేటటౌన్ : ఆర్థిక బాధలతో చదువుకోలేని నిస్సహాయస్థితిలో ఉన్న ఇరువురు పేద విద్యార్థులు కె.చరణ్‌తేజ(5వ), కె.నిత్యశ్రీ(2వతరగతి)లకు పట్టణానికి చెందిన గుండా ఉపేందర్ దంపతులు గురువారం రూ.5వేల ఆర్థికసాయం అందించారు. చిన్నారుల తల్లిదండ్రులు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి బాధను తెలుసుకుని ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త గుండా రమేష్, రిటైర్డ్ ప్రొఫెసర్ పీవీ.లక్ష్మీనారాయణ, పసుమర్తి కృష్ణమూర్తి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన గిలకత్తుల అయోధ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి రూ. 5వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండమల్ల కీర్తి, పల్స శ్రీహరి, శ్యామల రంగారెడ్డి, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తాళ్లసింగారం గ్రామంలో..

తాళ్లసింగారంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ వివాహానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ గురువారం ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన గుగ్గిళ్ల లావణ్య తండ్రి చిన్నతనంలోనే మరణించడంతో ఆమె వివాహ ఖర్చుల నిమిత్తం రూ. 5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.